VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	36-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పంపుటి 24 పంచిక 103 | విజయవాడ 19—7—74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మద్రాసేరాక

మద్రాసు, జులై 18

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమిళనాడులో ఒక్క రోజు పర్యటించటానికి భారత వైమానికదళం విమానంలో నేటికక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో తమిళనాడు గవర్నర్, ముఖ్య మంత్రి ఆయనకు స్వాగతం చెప్పారు.

చూశారాబోర్డు. మీ కిష్టం వుంటేనే కొనుక్కోండి.

రైతులకు వాణిజ్య బ్యాంకుల రుణాలు

హైదరాబాద్, జులై 18

రాష్ట్రంలోని వాణిజ్య బ్యాంకుల నుండి యీ సంవత్సరం సన్నకారు రైతులకు అధికంగా రుణాలు యిస్తుందనికి ప్రభుత్వ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ తన ప్రయత్నాలు ఉధృతం చేస్తుందని రవాణా మంత్రి శ్రీ చొక్కారావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ చొక్కారావు అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ కార్పొరేషన్ రైతులకు నేరుగా యివ్వలేదని అన్నారు. అయితే హామీదారుగావుంటూ రైతులకు వాణిజ్య బ్యాంకులనుండి అప్పులు యిస్తుందడంలో సహాయం చేశామని ఆయన అన్నారు.

గత సంవత్సరం ఈ కార్పొరేషన్ 20 లక్షం రూపాయలు రైతులకు యిస్తుందిం దని చెప్పారు.

అధికార భాష అమలు పరిశీలనకు కమిటీ నియామకం

హైదరాబాద్, జులై 18

అధికార భాషగా తెలుగు ప్రవేశపెట్ట బోతున్న సందర్భంలో ప్రభుత్వ ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నవో, లేవో పరిశీలనకు జిల్లా స్థాయిలో ఒక పరిశీలన కమిటీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రతి జిల్లాలోను, యీ క్రిందివారితో జిల్లాస్థాయి కమిటీలను ప్రభుత్వం ఏర్పరచింది. కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, వైస్‌చైర్మన్, ఎస్. పి., డి. ఆర్. వో., జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ ఆఫీసర్, కలెక్టర్ పి. ఎ. (సహకారం): కలెక్టర్ పి. ఎ., కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారులచే ఆ జిల్లానుండి నియమితులైన నలుగురు అనధికారులు. వీరిలో ఒక శాసన సభ్యుడు, ఒక శాసన మండలి సభ్యుడు వుంటారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో

రోగులనుండి ఫీజు వసూలు ప్రతిపాదన

శాసనసభలో శ్రీ శ్రీకృష్ణ తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్, జులై 18

ప్రభుత్వ ఆస్పత్రులలో చికిత్సపొందే రోగులనుండి నామమాత్రంగానైనా ఫీజును వసూలు చేసే ప్రతిపాదనపట్ల ప్రతిపక్ష నాయకులు శ్రీ వేముబావల్లి శ్రీకృష్ణ నేడు శాసనసభలో తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

వైద్య, ఆరోగ్యశాఖ వద్దులపై చర్చను ముగిస్తూ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రవేశపెట్టిన పై ప్రతిపాదన పట్ల తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేస్తూ ఇది పాలా "ప్రమాదకరమైన ప్రతిపాదన" అని అన్నారు.

ఈ ప్రతిపాదన ప్రత్యేకంగా పేదప్రజల వైద్య, ఆరోగ్య పదుపాయాలను దెబ్బ తీస్తుందని, ప్రజలకొరకు ఉచిత వైద్య సహాయం అనే మాటకు అర్థంలేకుండా పోతుందని, రాజ్యాంగంలో పొందుపరచిన పేదల హక్కులకు విలువ లేకుండా పోతుందని హెచ్చరించారు.

వైద్య సౌకర్యాలను మెరుగు పరచడానికి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించండి, పన్నులవారి దగ్గర నుండి ఫీజులు వసూలుచేయండి, మాకు అభ్యంతరంలేదు. అని చెబుతూ డాక్టర్ రాజగోపాల్ ప్రభుత్వ సహాయం లేకుండానే మంగళగిరి టి. బి. ఆస్పత్రిని ఏవిధంగా అభివృద్ధి పరిచిందీ ఆయన వివరించారు.

ఎలుకలున్నాయని ఇల్లు తగలబెడతారా!

వైద్య వదుపాయాల విషయంలో మన రాష్ట్రం యితర రాష్ట్రాల కన్నా వెనుకబడి వుంది. అయినప్పటికీ వైద్య వట్టభద్రులు విరుద్యోగులుగా వున్నారు. దీనికి పరిష్కారంగా కళాశాలలో సీట్లు తగ్గించటం - ఎలుకలు వున్నాయని ఇల్లు తగులబెట్టినట్లు వుందని విమర్శించారు

ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల సమస్య విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని ఏర్పరచుకోవాలి. ప్రతి డాక్టర్లకు పని అప్పగించే పద్ధతిలో ప్రభుత్వం ఆలోచించాలి.

ప్రమోషన్ల విషయంలో, సీనియారిటీ విషయంలో వారి ప్రావీణ్యత నిర్ధారణను జాగ్రత్తగా చేయాలని ఆయన సూచించారు.

ఆస్పత్రులను అభివృద్ధి పరచడానికి కావలసిన సామాగ్రికొరకు, వారి ఇష్టందుల పరిష్కారానికి ప్రొఫెసర్ల నందరినీ ఆహ్వానించి ఒక పదమును ఏర్పాటు చేయాలని, దీనివల్ల దుబారాఖర్చులు తగ్గిపోతాయని ఆయన అన్నారు.

కొత్త సమస్యలు

ఆరోగ్య, వైద్య శాఖలను వేరు చేయడంవల్ల కొత్త సమస్యలు ఎదురు కాకుండా నిపుణుల అభిప్రాయం తీసుకున్న తరువాతనే నిర్ణయం చేయాలని తెలిపారు.

డి. యం. యస్. అను నిర్ధారణమైన పనులేమీ అప్పగించలేదు. దీనితో ఎవరెవరు

(మిగతా 2 వ పేజీలో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొద్ది పాటి ఫీజు వసూలు

మంత్రి రాజమల్లు సూచన

హైదరాబాద్, జులై 18

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల నుండి కొద్దిపాటి ఫీజు వసూలు చేయవలసుతుందని నేడు శాసనసభలో వైద్య ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు సూచనప్రాయంగా తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వద్దులను ప్రవేశపెడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సహకార వైద్య కేంద్రాలు ప్రారంభించితే, యువ డాక్టర్లకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రోగులనుండి కొద్దిపాటి ఫీజు వసూలు చేయవచ్చునని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై వత్తిడి తగ్గించవచ్చునని సూచన చేశారు.

డిపార్టుమెంటులో సరిపడినంతగా నిధులేలేవని తెలుసునని, ఆర్థిక లోటు, కొన్ని లోపాలుకూడా వున్నాయని తెలుసునని అన్నారు.

వీటిని పరిష్కరించడానికి కొంతకాలం పడుతుందని అన్నారు.

5 వ పణాళికాకాలానికి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో ఎలాంటి క్లిష్టమైన కేసులు వచ్చినా చికిత్స చేయగలిగిన అనుభవజ్ఞుల్ని ఏర్పాటు చేయాలని దానిని ఏర్పాటు చేయాలి

(మిగతా 2 వ పేజీలో)

ప్రధానికి వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 18

హైదరాబాద్‌లో కేంద్ర యూనివర్సిటీ ఏర్పాటు బిల్లును వర్షాకాలం పార్లమెంటు సమావేశం మొదటివారంలోనే ఆమోదించాలని శాసనమండలి కమ్యూనిస్టు నాయకులు నేడొక ప్రకటనలో ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

మొదటి వారంలోనే బిల్లు ఆమోదించడంవల్ల ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే యూనివర్సిటీ ప్రారంభించేందుకు తర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ కృష్ణారావు తెలిపారు.

షెడ్యూల్డ్ పథకం మేరకు ఏర్పరిచే ఈ యూనివర్సిటీని ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే తెరవడం అనేక దృష్ట్యా కొత్త నుండి అత్యవసరమని తెలిపారు. దానివల్ల జంటనగరాలలో విద్యా సౌకర్యాలు పెరుగుతాయని చెప్పారు.

ఈ సంవత్సరమే యూనివర్సిటీనార్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రం తగిన వత్తిడి తెస్తుందని ఆయన అభిప్రాయం ప్రకటించారు

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని 9 వ షెడ్యూలులోచేర్చే రాజ్యాంగ సవరణను కనీసం యీ సమావేశంలోనైనా చేర్చాలని కోరారు.

స్వరణ్ సింగ్‌కు అజీజ్ సమాధానం

న్యూఢిల్లీ, జులై 18

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ లేఖకు పాక్ విదేశాంగమంత్రి అజీజ్ అహ్మద్ సమాధానం పంపారని పాకిస్తాన్ రేడియో నేడు తెలిపింది.

సమాధానం వివరాలు తెలియవలసేలేదు. సరిహద్దులో భారత్ పైన్యాన్ని సమీకరిస్తుందన్న పాక్ ప్రచారం నిరాధారమని జులై 12 వ శ్రీ సింగ్ తన లేఖలో తెలిపారు.



సైప్రస్ సమీపంలో కాల్పుల్లో ఇద్దరి మృతి

జెంషెడ్‌పూర్‌లో

పాట్నా, జులై 18

జెంషెడ్‌పూర్‌లో విద్యార్థులపై పోలీసులు నేడు కాల్పులు జరపటంతో ఇద్దరు మరణించారు ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

రాంచీ యూనివర్సిటీ ఇంటర్మీడియట్ పరీక్షలను భగ్నంచేసేందుకు వారు ఆడ విద్యాలయ కాలేజిపై రాళ్ళు రువ్వుతున్నారని అధికారవర్గాలు తెలిపాయి. పోలీసులు వచ్చిన సమయ గుంపులోనివారు గ్రామస్థులు, బాంబులు కూడా విసిరారని చెప్పారు.

సైప్రస్ స్వాతంత్ర్య రక్షణకు బ్రిటన్ హామీ

లండన్, జులై 18

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకై 1960 వ సంవత్సరంలో ఇచ్చిన హామీమేరకు బ్రిటిష్ ప్రభుత్వం గట్టిగా నిలబడుతుందని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌కు నేడు చెప్పారు.

విల్సన్‌తో మకారియోస్ సమారు గంట సేపు జరిపిన సమావేశంలో పై హామీ యిచ్చారు. మాల్టా నుండి లండన్ వస్తున్న ప్రాంతంలోని రాయల్ విమానాశ్రయానికి మకారియోస్ వచ్చిన 3 గంటలలోనే యీ సమావేశం జరిగింది.

మకారియోస్ లండన్ రాగానే, పత్రికల వారితో మాట్లాడుతూ, గ్రీక్ సైనిక ప్రభుత్వం యీ కుట్రను ఏర్పాట్లు చేసిందనీ, సైప్రస్ నేషనల్ గార్డులో పనిచేస్తున్న గ్రీక్ ఆఫీసర్లు ఆ కుట్రను అమలు జరిపారనీ చెప్పారు.

ఈ సమయంలోనే టర్కీ ప్రధాని బ్యులెంట్ ఎజెవిట్ సైప్రస్ సంక్షోభంపై బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేందుకై అంకారానుండి విమానంలో బయలుదేరారు.

పశ్చిమాసియాలో సుస్థిరపరిస్థితులను నెలకొల్పవలసివున్నప్పుడు, పక్షపాతమైన అధ్యక్షుడు మకారియోస్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించవలసివుంటుంది. మకారియోస్‌ను గద్దెదిస్తే సైప్రస్ అధ్యక్షుడుగా పూర్తి అధికారాలతో ఆయన తిరిగి అక్కడకు వెళ్ళవలసి వుంటుందనీ అన్నారు.

ఇదే సమయంలో మధ్యధరాసముద్రం లోని రెండు యుద్ధ నౌకలు కమాండో కారియర్ హెర్మెస్ అనుబంధిత మిసైల్ విధ్వంసకనౌక డిస్ట్రాయర్, వాటి పతకాల్లో పాతికమంది మరిన్ని సైనికులతో నేడు సైప్రస్ బయలుదేరి వెళుతున్నట్లు వార్త సంస్థలు తెలిపాయి.

ఒకే ఒక రోజులో త్వరితగతిని దౌత్య పరమైన పరిణామాలు సంభవించటంతో బ్రిటిష్ ప్రభుత్వం కమాండో కారియర్ హెర్మెస్‌ను మధ్యధరా స్థావరం నుండి తూర్పు మెడిటరేనియన్ కార్యకలాపాలు నిర్వహించాలని యుద్ధనౌకలకు ఆదేశించినట్లు ఉత్తరువు జేసింది.

సైప్రస్‌లో రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం ఆవశ్యకతను అందరూ వ్యక్తం చేస్తూనే వున్నారు రెండు రోజులలో అంకారా రాయబారి హుసేన్ బాన్యా మీడియాలో రాయబారం నిర్వహిస్తూ సైప్రస్ తిరుగుబాటు గ్రీక్-సైప్రస్ ప్రజల అంతరంగిక వ్యవహారమని గ్రీక్ విదేశాంగ మంత్రి కాస్ స్టాంటీన్ ప్రిమాస్ ఆయనకు స్పష్టంచేశారు.

పూర్వ స్థితి పునర్ప్రతిష్ఠ

సైప్రస్‌లో మకారియోస్ ప్రభుత్వాన్ని పునర్ప్రతిష్ఠించడంతో పాటే కృషికి పాకిస్

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ, మద్రాసు

రైల్వే విద్యుదీకరణ పథకం అమల్లో జాప్యం?

మద్రాసు, జులై 18

విజయవాడ - గూడూరు మద్రాసు - గూడూరు రైల్వే విద్యుదీకరణ కార్యక్రమాలను మందగింప జేయనున్నారని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రస్తుత బడ్జెట్ లోటుదృష్ట్యా రైల్వేల వ్యయంలో పెద్ద ఎత్తున కోతపెట్టాలని ప్రభుత్వం తెలిపింది. విజయవాడ-గూడూరు మద్రాసు-గూడూరు విద్యుదీకరణకు వ్యయ పథకాలలో చిట్టచివరి ప్రాధాన్యత మాత్రమే ఉంది. అరిడైన పథకాల జాబితా సమస్య వస్తే ముందుగా గుర్తయ్యేది యీ పథకమే దాదాపు రు 40కోటు ఖర్చయే విజయవాడ-గూడూరుపథకం1977నాటికి పూర్తవుతుందని అంచనా. అలా జరిగితే ఏటా వాటాగైదు కోట్ల రూపాయల పొదుపు జరుగుతుంది.

ఈ పథకం ప్రాథమిక నిర్మాణం ముగిసింది. దీనికి రు. 3 కోట్లు ఖర్చయింది. కంట్రాక్టర్లు కూడా విజయవాడలో కార్యాలయాలు తెరిచారు. పరికరాల సేకరణను వారు ప్రారంభించారు.

ప్రాజెక్టులో ఇప్పుడు 300 మంది రెగ్యులర్ నిర్వహిస్తున్నారు, 100 మంది దిన వేతన నిర్వహిస్తున్నారు.

నిర్మాణం తీవ్రంగా సాగేప్పుడు 800 మంది రెగ్యులర్ స్టాఫ్, 2000 మంది దిన వేతన సిబ్బంది ఉంటారు.

ఈ పథకాన్ని జాయిదా వేయడంగానీ, జాప్యంగానీ చేస్తే దాని వ్యయం పెరగడమే కాక యిక్కడ ఉపాధి అవకాశాలు బంద్ అవుతాయి.

అసెంబ్లీలో వాకౌట్

హైదరాబాదు, జులై 18

ఆంధ్ర, తెలంగాణ కౌలుదారి పరిరక్షణ బిల్లు (1970) కు విరుద్ధంగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు సభ్యులు, శ్రీ సి. ఎ. కె. రావు నేడు శాసనసభనుండి వాకౌట్ చేశారు.

నేడు ప్రవేశపెట్టిన యీ బిల్లుపై తమ సందేహాలకు వివరణ యివ్వనందుకు వారు విరసించారు.

టర్కీ-బ్రిటిష్ ప్రధానుల చర్చలు

లండన్, జులై 18

సైప్రస్ పరిస్థితులపై టర్కీ, బ్రిటిష్ ప్రధానమంత్రులు తర్చలు ముగించారు. అయితే సైప్రస్‌లో జరిగే పరిణామాలపై సమీక్ష సంప్రదింపులు పెట్టుకోవాలని ఉభయులూ అంగీకరించారు.

సైప్రస్‌లో ప్రజాస్వామిక పద్ధతులతో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలద్రోసి [illegible] ఆక్రమణ ద్వారా తొలగించినందుకు ఉభయదేశాల ప్రధానులు ఆందోళన వ్యక్తంచేసినట్లు డౌనింగ్ స్ట్రీట్ - 10 నుండి ఒక ప్రకటన వెలువడింది.

అయితే, ఆ ప్రకటనలో ఉభయదేశాల ప్రధానుల మధ్య 3.30 గంటల పాటు జరిగిన వ్యక్తిగత చర్చల వివరాలను తెలియచెయ్యలేదు. తర్చలకు ఉభయదేశాల విదేశ మంత్రులు హాజరయ్యారు.

ట్రక్కు-టైర్లకుంభకోణం

—మంత్రి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 18

పేరూ పూరూ లేని ఒక అడ్రసు పేరుతో ఒక ఇండెంటు చూపించి హైదరాబాద్‌లోని తైరకాబాద్‌వద్ద వున్న సెంట్రల్ మోటార్ యూనిట్, మిండ్‌కాంపౌండ్ వద్ద వున్న పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్ నుండి ఆరువైల ఒక్కవేల ఆరువందల పద్నాలుగు రూపాయల ముప్పైనాలుగు పైసల విలువ చేసే ట్రక్కు టైర్లు తరలించకపోయినట్లు ఇంజినీరింగ్ సంస్థ వి. కృష్ణమూర్తి నాయుడు నేడుశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీకాసాని నారాయణ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ టైర్లు ప్రభుత్వ లారీల మీద స్టోర్సులో నుండి బయటకు తీసుకెళ్ళినట్లు తరువాత బ్లాక్ మార్కెట్టుకు అమ్మివేశారని చెప్పారు.

దీనిపై క్రైమ్ బ్రాంచ్ సి. ఐ. డి. చేత దర్యాప్తు చేయించే బాధ్యత 1973 డిసెంబర్ మొదటి తేదీన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు అప్పగించడమైందని ఆయన చెప్పారు. శ్రీ డి. వెంకయ్యనాయుడు (సూపర్‌వైజర్) రాజేశ్వరరావు (స్టోర్సు అసిస్టెంటు) అను నస్పెండ్ చేయడం జరిగిందని మంత్రి చెప్పారు.

దర్యాప్తు తుది నివేదిక అందిన తర్వాత గాని యీ కుంభకోణంలో వున్న అధికారులు తెలియబరచగలరని చెప్పారు. త్వరలో నివేదిక అందగలదని ఆశిస్తున్నానని చెప్పారు.

ప్రస్తుతం వున్న సమాచారం ప్రకారం వెంకయ్యనాయుడు తెలివికి తీసుకొని వాటిని రవాణా చేశారని మంత్రి చెప్పారు.

ఇందులో ఉన్నతాధికారుల మిలాఖత్ ఏదో వుందనే లేకపోతే యీ పని సాధ్యం అయ్యేదికాదని నారాయణ, కమ్యూనిస్టు సభ్యులు వరదా పత్తనాయక్, రాయం, నాగిరెడ్డి అన్నారు.

గిరిజన ఏజన్సీ పనితీరు

హైదరాబాదు, జులై 18

గిరిజన అభివృద్ధి ఏజన్సీ నిర్వహణను గురించి ముఖ్యమంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఇరువురూ నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో గట్టిగా సమర్థించారు.

శ్రీయుతులు టి. చిట్టెమాయుడు, పి. నరసింహారావు, బి. హరిజన్నలు ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీ కాట్రపాటి శ్రీరామమూర్తి సమాధానం చెబుతూ గిరిజన అభివృద్ధి ఏజన్సీ 1972 జనవరిలో నిర్వాణం చేయబడిందనీ ఇది కేంద్ర ప్రభుత్వం సహాయంతో నిర్వహింపబడుతున్నదని తెలిపారు.

1971.72 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రు. 78 లక్షలు, 1972-73 సంవత్సరంలో రు. 21.91 లక్షలు విడుదల చేసిందనీ, ఈ సంవత్సరం నుంచి రు. 38



ప్రతిపక్షాల శక్తులతో జయప్రకాశ్ మిలాఖత్

న్యూఢిల్లీ, జులై 17

"ఆపిలీకి వ్యతిరేకంగాను, బిహారు శాసనసభ రద్దుకై జరిపే "పవిత్ర పోరాటం"లో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ, మితవాద అభివృద్ధి విరోధక శక్తులతో ఏ విధంగా మిలాఖత్ అవుతున్నదీ స్పష్టంగా బహిర్గతం అవుతోంది.

మితవాద అభివృద్ధి విరోధక శక్తులతో జయప్రకాశ్ మిలాఖత్ అవుతున్నాడంటే, అయనకు "ప్రజాస్వామ్యం" పట్ల ఎంత ప్రేమ వున్నదీ స్పష్టం అవుతోంది.

శివసేనకు జయప్రకాశ్ సహకారం

ప్రెస్ ఆఫ్ ఇండియా జులై 17 వ తేదీ పత్రిక యీ క్రింది విధంగా వ్రాశారు.

బీహారులో లాగే మహారాష్ట్రలో కూడా ఆపిలీకి వ్యతిరేక ఆందోళన ప్రారంభిస్తే తమ పంథా సంఘర్షణ సహకారం అంటగట్టిస్తుందని శ్రీ జయప్రకాశ్ నారాయణ సమీప నాయకులు శ్రీ బాల్ ఠాకరేకి తెలియచేశారు.

బొంబాయిలో గురువారంనాడు జయప్రకాశ్‌నారాయణను కలుసుకొని, పనూజంనుండి ఆపిలీకి విస్తృతంచేసే దుష్ట మహారాష్ట్రకో పోరాటం ప్రారంభించేందుకు అంగీకారం తెలియజేసినట్లు విశ్వసించవలసివుంది.

పోరాటం ప్రారంభించేందుకు శివసేన సంసిద్ధత తెలిపినందుకు జయప్రకాశ్ నారాయణ సంతోషం వ్యక్తం చేసి, అయితే మహారాష్ట్రను పోరాటాన్ని విస్తృతం చెయ్యాలనే ఉద్దేశం కనబడలేదని చెప్పారు. అయితే ఆందోళన జరపడానికి స్థానిక సంస్థలను స్వేచ్ఛ కలదని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

కేవలం ముఖ్య నిర్మాత, ప్రైవేట్ యూనియన్ నాయకుడు శ్రీ దత్తావ్‌తో ధారావి కలసి వచ్చాడు. తర్వాత శ్రీ మనోహర్‌జోషీ, ఎం. ఎల్. సి. వారిని కలుసుకున్నాడు.

తమ ఆందోళనను బలపరచే అన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు యిస్తే రాష్ట్ర శాసనసభ తదితర సౌధ సంస్థలు గ్రామ పంచాయితీల నుండి తమ సభ్యులందరూ రాజీనామాలు యిస్తారని ధారావి జయప్రకాశ్‌కు హామీ యిచ్చారు.

విద్యార్థి పరిషత్ చర్చలు

పీటీఐ జులై 18 వ తేదీ యిలా వ్రాసింది:

జనసంఘ్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఢిల్లీ శాఖకు చెందిన కొందరు నాయకులు, కొద్దిరోజుల క్రితం బొంబాయిలో శ్రీ జయప్రకాశ్ నారాయణతో రహస్య సమావేశం జరిపినట్లు తెలుస్తోంది.

ఇటీవల జయప్రకాశ్ బొంబాయి వచ్చినప్పుడు, అఖిలభారత విద్యార్థి పరిషత్ నాయకులు. ఇప్పుడు ఢిల్లీలో వున్న ఆర్. యస్ యస్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో సభా, బొంబాయి ప్రత్యేకంగా వచ్చినట్లు తెలుస్తోంది.

అయితే జయప్రకాశ్‌కు, విద్యార్థి పరిషత్ నాయకులకు మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఏమి తర్చించారో మాత్రం తెలియదు. అయితే ఆ తర్చల స్వభావాన్ని గురించిన అనేక అంశాలు న్యూఢిల్లీలో వివరించబడాయి

బీహారులో జయప్రకాశ్ నారాయణ సజ్జత్తిమేరకు జరుగుతున్న విద్యార్థుల ఆందోళనను బలపరుస్తూ ప్రకర్షన జరపాలని ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థులలో ఒకవర్గం నిర్ణయం చేసింది. యస్. యస్. పి. తో సంబంధాలుకల ఒక వర్గానికి చెందిన విద్యార్థులు జులై 20 న తెలిసిన విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రదర్శన జరపాలని నిర్ణయించుకున్నారు.

న్యూఢిల్లీలో "నిరవధిక పోరాటం" జరపాలని విద్యార్థి పరిషత్ ఒక ప్రతిపాదన చేసి అభిప్రాయ సేకరణ చేసింది. తమ పరిషత్తు సభ్యులందరూ సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చింది.

అయితే, విద్యార్థి పరిషత్ జాతీయ ఆధ్యక్షుడు దీనిపై ఆందోళనను, నిరవధిక రకం అని గాని, గుజరాత్ రకం అని గాని పేరు పెట్టలేదు అయినప్పటికీ, బీహారులో జయప్రకాశ్‌తో కలిసి ఆందోళన సాగిస్తున్న విద్యార్థి పరిషత్ ఏ కార్యక్రమాన్నైతే తెలియచేసిందో సరిగ్గా అదే కార్యక్రమాలను తెలిపింది.

బొంబాయిలో జయప్రకాశ్‌తో, జనసంఘ్ నాయకత్వానగల ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ నాయకత్వం జరిపిన తర్చలు ఎటువంటి, "ప్రభుత్వ వ్యతిరేక పోరాటానికి" సిద్ధంగా వుండవలసిందిగా విద్యార్థులను యిప్పుడు ఏమాత్రం స్పష్టం చేస్తోంది. వేసవి సెలవుల అనంతరం, ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని తెరిచి తెరవగానే ప్రభుత్వ వ్యతిరేక పోరాటానికి సలుపవచ్చింది.

"మంత్రివర్గ స్థానంలో వున్న అవినీతిని, అధిక ధరలను, నిరుద్యోగం గురించి జాగ్రత్తగా చేసేందుకై యీ "పోరాటం" ఉద్దేశింపబడింది. కొద్ది కాలం క్రితం సర్వోదయ యువజన సంఘంలో ఉపన్యసిస్తూనే తనకు జాతీయ సేవలు అందించిన ఒక వ్యక్తి కూడా యిదే విధమైన విజ్ఞప్తి చేశాడు.

(మిగతా 2 వ పేజీలో)

ప్రజాసాధన

1974 జులై 19 శుక్రవారం

"పోలీసు లాఠీ"

ఏయూజంలోవున్న చెడుగులన్నీ పోలీసుశాఖలో వున్నాయని, అయితే లాఠీ చేతుల్లో ఉంది గనుక అవి మరికొంత హెచ్చుగా ఉంటాయన్నారని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనసభలో చర్చ సందర్భంలో జవాబుగా అన్నారు.

సమాజంలోవున్న చెడుగులను నిర్మూలించడానికి ప్రభుత్వం చేతుల్లో ఉన్న ప్రధాన సాధనాల్లో పోలీసుశాఖ ఒకటి. ఆ శాఖలోని చెడుగులను కొనసాగనిస్తే వారి చేతుల్లో ఉన్న లాఠీని అదుపు చేయడానికి కనీసం ముఖ్యమంత్రి చెప్పిన శ్రేయోరాజ్యంగానైనా ప్రస్తుత రాజ్యం ఎలా ఉండాలో అన్నదే సమస్య.

ముఖ్యమంత్రి చెప్పిన ప్రస్తుత శ్రేయోరాజ్యంలో "పోలీసు శ్రీ" బాకీమార్కెట్లోని మీద, దొంగ రవాణాదార్ల మీద, బట్టీ మాఫియాలో సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తున్న అధికలాభ దళారులమీద వీరవిహారం చేయడం. బలహీనవర్గాలపై అంతులేని దౌర్జన్యకాండ జరుపుతున్న భూస్వామ్య నిరంకుశత్వపు తిండిదారి వర్గాలమీద తన ప్రతాపం ఏమాత్రం ప్రదర్శించదు.

అదిగా ముఖ్యమంత్రి పేర్కొన్న శ్రేయోరాజ్యంలో కనీస సామాజిక న్యాయాన్ని అమలు చేయడానికి కూడా ఈ "పోలీసు లాఠీ" ఉపకరించదు.

విశిష్ట సామాజ్యవాద పరిపాలన రక్షణకు ఆనాడు దేశభక్తులమీద పోలీసులాఠీ స్వైరవిహారం చేసేది. నేడు సామాజిక న్యాయం కావాలన్న వారిమీద స్వైరవిహారం చేస్తున్నది. పేద వర్గాలమీద, శ్రామిక వర్గాలమీద పోలీసు మీద బండిలా నడుస్తూంది. కాని స్వార్థపరవర్గాల ఎదుట మాత్రం చేతులు కట్టుకొని నిలబడుతూంది.

స్వార్థపరవర్గాలు తమ అక్రమ లాభార్జనను యథేచ్ఛగా కొనసాగించుకోవడానికి పోలీసు శాఖతోసహా ప్రభుత్వ యంత్రాంగాన్నంతటినీ అవినీతి లంచగొండితనాలతో ముంచెత్తుతారు.

అంతేకాదు. సెక్స్, క్రైమ్‌లను లాభసాటి వ్యాపార సాధనాలుగా చేసుకొని సమాజంలో అవలక్షణాలన్నింటినీ సృష్టించేది ఈ దోపిడీ వర్గాలే. పోలీసు శాఖలో వ్యాపించిన దుర్గంధమంతా సమాజసంపదను దోచుకునే వర్గాలు వ్యాపింపచేసినదే కాని పోలీసుశాఖ సమాజ సంపదనంతా సృజించే శ్రామిక ప్రజానీకం కాదు.

సమాజంలో అవలక్షణాలు ఆకాశాన్నుండి ఊడిపడడ లేదు. భూమిలోంచి పుట్టుకొని రాలేదు. సామాజిక ప్రగతిని పెడదారి పట్టించి విషవాన్ని అడ్డుకొట్టజూసే దోపిడివర్గాల చేతివరుసలు ఈ అవలక్షణాలు,

అలాగే ఏ మేరకు స్వార్థపర వర్గాల అక్రమాన్ని, అన్యాయాన్ని, దోపిడిని నిర్మూలించడానికి ముఖ్యమంత్రి సంసిద్ధుడో, ఆ మేరకు సమాజంలో అవలక్షణాలను నిర్మూలించడానికి పోలీసుశాఖలో అట్టి అవలక్షణాలను తొలగించాలి.

కోవిశాంతి చర్యలు

అధికార

న్యూఢిల్లీ, జులై 17

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనను తీసుకొనా

ఆదాయం పన్ను చెల్లింపుదార్లకు నిర్బంధ పొదుపుపథకం

రాష్ట్రపతిచే ఆర్డినెన్సు జారీ

న్యూఢిల్లీ, జులై 17

సంవత్సరానికి రు. 15 వేలకు పైగా సంపాదించే ఆదాయం పన్ను చెల్లింపుదార్లు నిర్బంధంగా పొదుపుచేసే ఆర్డినెన్సును రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు జారీచేశారు.

మంత్రివర్గ అత్యవసర సమావేశం తరం జారీచేసిన యీ ఆర్డినెన్సు ద్రవ్యోల్బణాన్ని అరికట్టే ప్రభుత్వ చర్యలలో మూడవది.

తొలుతటిదానికి చెందిన వస్తువుల తాలూకా ఆర్డినెన్సు ప్రస్తుతానికి రెండు సంవత్సరాల పాటు (1974-75, 1975-76) అమలులో వుంటుంది.

వృత్తికారులు, వ్యాపారులు, ఇంటియజమానులు, ఆదాయపు పన్నుకట్టే యితరులకు సవరకం వర్తిస్తుంది.

నిర్బంధ పొదుపు చేసే ముఖ్యాంశం 8½ శాతంగా వున్న సాధారణ వడ్డీపై చెల్లిస్తారు.

ఆర్డినెన్సు ప్రకారం సంవత్సరానికి రు. 15000 - 25000 లమధ్య ఆదాయం వచ్చేవారు తమ ఆదాయంలో నాలుగు శాతాన్ని డిపాజిట్ చేయవలసివుంటుంది.

అలాగే రు. 25,000- రు. 70000 లమధ్య ఆదాయం వచ్చేవారు 5 శాతాన్ని, రు. 70 వేలకు పైగా ఆదాయం వచ్చేవారు 8 శాతాన్ని డిపాజిట్ చేయవలసి వుంటుంది.

ఈ పథకం పరిమితంగా మొదటి సంవత్సరంలో రు. 50 కోట్లు, రెండవ సంవత్సరం రు. 55 కోట్లు నిర్బంధంగా పొదుపు చేయవలసి వస్తుంది. దాదాపు ఆదుకక్షలమందికి పథకం వర్తిస్తుంది.

డిపాజిట్లను రెండేళ్ళపాటు వుంచాలి. వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలనుండి వచ్చే ఆదాయాలను కలిపి నిర్బంధంగా పొదుపు చేయవలసిన మొత్తాన్ని నిర్ణయిస్తారు.

నిర్బంధంగా పొదుపుచేసిన డిపాజిట్లను రెండు సంవత్సరాల తర్వాత ఐదు వార్షిక వాయిదాలలో తిరిగి చెల్లిస్తారు. డిపాజిట్లను ఒకేసారిగాని, దఫాల వారీగాకాని చేయవచ్చును.

గతంలో జారీచేసిన పేదల సంక్షేమ ఆర్డినెన్సు, డివిడెండ్ పరిమితి ఆర్డినెన్సుల పరిధిలోనే దాదాపు రు. 500 కోట్లు వసూలయినందున తొలగింపబడతాయి.

పథకానికి సంబంధించిన యితర వివరాలను తర్వాత ప్రకటిస్తారు. డిపాజిట్లను ప్రభుత్వం ప్రకటించిన బ్యాంకులలోనే చేయవలసి వుంటుంది.

సోవియట్ శాంతి విధానం

ఫిల్లాన్ వివరణ

మాస్కో, జులై 17

సోవియట్ యూనియన్ శాంతివిధానం, ప్రపంచంలో శాంతిని పటిష్టపరచ వలసిన చర్యలకు అనుగుణంగా వుందని లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. యస్. ఫిల్లాన్ నేడిక్కడ అన్నారు.

భారత సోవియట్ మధ్య జరిగిన శాంతి, సహకార ఒప్పందం తృతీయ వార్షికోత్సవం జరుపుకొంటున్నందున తమకు సంతోషంగా వుందని అయన చెప్పారు.

శ్రీ ఫిల్లాన్ ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్నారు. ఎ. పి. యస్. కిచ్చిన ఇంటర్వ్యూలో అయన పై విధంగా అన్నారు.

రాష్ట్రపతికి సర్వీసు కమిషన్ పరీక్షలు

త్వరలో జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 17

ఉద్యోగాలపై నిషేధాన్ని రాష్ట్రప్రభుత్వం తొలగించిందని, దీనివల్ల ఉద్యోగాలకు సంబంధించి రాష్ట్రస్థాయి సర్వీసు కమిషన్ త్వరలో పరీక్షలు నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

రెండవసారి ఉద్యోగులను క్రమబద్ధం చేసినందుకు శ్రీ ఎ. శ్రీరాములు లేవనెత్తిన అంశంపై ముఖ్యమంత్రి యీ వివరాలను ప్రకటించారు.

1973 జనవరి ఒకటవ తేదీనాటికి రెండు సంవత్సరాలు సర్వీసుగల రెండవసారి ఉద్యోగులందరి తమ సర్వీసులను రెగ్యులర్ చేసి జపేందుకు పరీక్షలు రాయవచ్చునన్నారు. రెండు సంవత్సరాల సర్వీసులేని ఉద్యోగులు కొత్తగా ఉద్యోగాలలో నియమించేందుకు సర్వీసు కమిషన్ నిర్వహించే పరీక్షలు రాయవలసి వుంటుందన్నారు.

కనీసం ఎక్కువమందిని రెండవసారి ఉద్యోగులను క్రమబద్ధం చేసి వారి సర్వీసులను పరిశీలించి అర్హులైన వారిని మాత్రమే పరీక్షలకు పంపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

సోవియట్ శాంతి చర్యలు

అధికార

న్యూఢిల్లీ, జులై 17

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనను భగ్నం చేసేందుకు సోవియట్ రాయబారి పాల్గొనడం యిక్కడ ఎత్తి చూపిన 'ఎస్టర్న్ విద్యార్థి సంస్థ' విడిచిపెట్టింది.

జైపూర్ సమాగంపై దీక్షిత్ వివరణ

న్యూఢిల్లీ, జులై 17

అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం సంఘటితమయ్యేలా నారాయణ్ తమిళనాడులో ఆందోళనను ప్రారంభించడంపట్ల ఎంతో సంతోషిస్తున్నాను. జైపూర్‌లో చెప్పలేదని హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ చెప్పారు.

తాను చెప్పినది పత్రికలలో సక్రమంగా రాలేదని అంటున్నారు.

అవినీతి అరోగణలు చేయబడుతున్న తమిళనాడులో రాష్ట్రంలో అందోళన ఎందుకు జరుగలేదని ప్రశ్నించబడగా తాను ప్రశ్నే పుట్టదని అయన చెప్పారు.

తమిళనాడులోగాని లేదా మరే రాష్ట్రంలోగాని యిలాంటి ఉద్యమం ప్రారంభించితే హోంమంత్రిగా తాను దాని పై స్పందిస్తానని అయన చెప్పారు.

నూతన ఆహార విధానానికి మద్దతు

న్యూఢిల్లీ, జులై 17

నూతన ఆహార విధానాన్ని అమలుపరచడంలో ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని యివ్వగలమని అఖిలభారత ఆహారధాన్యాల డీలర్ల అసోసియేషన్ నేడిక్కడ ప్రకటించింది.

కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్‌తో ఈ హామీని యిచ్చినట్లు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ భగీరథ్‌ప్రసాద్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలియచేశారు.

యీ పథకం రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఒకేమొదటంగా రాష్ట్రాలుగానే వుండాలని, ఆహారధాన్యాల అంతరాష్ట్ర రవాణాను అనుమతించాలని అ లేఖలో సూచించడం జరిగిందని అయన చెప్పారు.

రైతులపైనా, వ్యాపారులపైనా లెవీ విధించరాదని. సరఫరా పరిస్థితి మెరుగుపడే వరకు నిర్బంధీకరణ జరిగినవరదుగాక వ్యాపారులపై లెవీ విధించవద్దని అ లేఖలో సూచించడం జరిగింది.

ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలన్న ప్రతిపాదనపట్ల అయన హర్షం ప్రకటించారు.

రైల్వేకార్మికుల నిరసన వారం

కుమారస్ ప్రకటన

అహ్మదాబాద్, జులై 17

కొలగింపబడిన రైల్వేకార్మికులను తిరిగి పనిలో నియమించడంకు దేశవ్యాపితంగా రైల్వేకార్మికులు జులై 22 నుండి 28 వరకు నిరసన వారం జరుపుతారని ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధించబడిన ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు శ్రీ పి. కె. కుమారన్ నేడిక్కడ తెలిపారు.

ఇటీవల జరిగిన రైల్వే సమ్మెలో పాల్గొన్నందుకు దాదాపు 15 వేల మంది పర్మినెంటు కార్మికులు, 5 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిలో నుండి తొలగింపబడ్డారని పత్రికా గోష్ఠిలో అయన తెలిపారు.

అంటేగాకుండా 2 వేల మంది కార్మికులు సస్పెండ్ చేయబడ్డారని, వేల సంఖ్యలో కేసులు మోపబడ్డాయని, దాదాపు ఉపసంహరించాలని అయన అన్నారు.

రైల్వే కార్మికుల పోరాట సమన్వయ కమిటీ ఎగసాధించిన వ్యతిరేకవారం జరపమని పిలుపు యిచ్చిందని, ప్రభుత్వం హామీలను అమలుపరచడంలో విఫలత కొనసాగించబడిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోకపోవడం, పెండింగ్‌లో వున్న డిమాండ్లపై సంప్రదింపులు జరపకపోవడం జరుగుతున్నదని అయన అన్నారు.

కల్తీపాలు అమ్మిన వ్యక్తికి జైలు శిక్ష

విజయనగరం, జులై 17

విజయనగరంలో యాదల పైడి అప్పారావు కల్తీ పాలు అమ్మినందుకు వారం రోజులు జైలుశిక్ష, రూ. 500/- జరిమానా విధిస్తూ ఎడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు.

జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు జైలు శిక్ష విధించారు. (పి. పి.)

"విప్లవకర విద్యార్థి సంస్థ"

పాల్నా, జులై 16

ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'గెరిలా నడక' ద్వారా యీ 'బూర్జువా ప్రభుత్వ' నమూనా భగ్నం చేసేందుకు సోయిరా బోరా సంకల్పించినట్లు యిక్కడ ఎర్పడిన 'ఎస్టర్న్ విద్యార్థి సంస్థ' విడిచిపెట్టింది.

జైపూర్ సమాగంపై దీక్షిత్ వివరణ

న్యూఢిల్లీ, జులై 17

అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం సంఘటితమయ్యేలా నారాయణ్ తమిళనాడులో ఆందోళనను ప్రారంభించడంపట్ల సంతోషిస్తున్నాను. జైపూర్‌లో చెప్పలేదని హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ చెప్పారు.

తాను చెప్పినది పత్రికలలో సక్రమంగా రాలేదని అంటున్నారు.

అవినీతి అరోగణలు చేయబడుతున్న తమిళనాడులో రాష్ట్రంలో ఆందోళన ఎందుకు జరుగలేదని ప్రశ్నించబడగా తాను ప్రశ్నే పుట్టదని అయన చెప్పారు.

తమిళనాడులోగాని లేదా మరే రాష్ట్రంలోగాని యిలాంటి ఉద్యమం ప్రారంభించితే హోంమంత్రిగా తాను దాని పై స్పందిస్తానని అయన చెప్పారు.

రాజములు

(1 వ పేజీ తరువాయి)

లని ప్రభుత్వ వంకర్చుమని అయన అన్నారు.

ఈ ఉద్యోగాలోనే హైదరాబాదునగరంలో అనేక పెద్ద హాస్పిటళ్ళలో యునాని శాస్త్ర చికిత్స గుండె నరాల చికిత్సా విభాగాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు కేంద్రం ఇచ్చిన ప్రత్యేక నిధుల నుండి ఒక కోటి రూపాయలు కేటాయించి బడిందని తెలిపారు.

నిజాంషుగర్స్‌లోని కె. జి. హాస్పిటల్‌ను, తర్నాకలోని జనరల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి నిర్ణయించడమైంది.

వైద్య విద్యాశిక్షణను మెరుగుపరచడానికి, ప్రవేశాలను పెంచేందుకు వచ్చే సంవత్సరం నుండి ప్రభుత్వ వైద్యకళాశాలలో పట్టి సంఖ్య తగ్గించాలని ప్రతిపాదనవచ్చినట్లు మంత్రి చెప్పారు.

జిల్లా ఆసుపత్రుల నిర్వహణను అభివృద్ధి చేసేందుకు సివిల్ అసిస్టెంటు సర్జన్లు, సివిల్ సర్జన్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, అదనపు డైరెక్టరేట్ పద్యస్థాయి నిబ్బందిని ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కాగా దీనివల్ల సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సివిల్ సర్జన్లకు ప్రమోషన్ అవకాశాలు పెరుగుతాయి జాలాకా అన్నత్రులలో డిప్యూటీ సివిల్ సర్జన్ నియామకం జరగదచ్చు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై పర్యవేక్షణనుకూడా ఏర్పాటు చేయనున్నారు.

నర్సుల, వర్క్ సిబ్బందికి నర్సుల జీతభత్యాలు పెంచడం జరుగుతుందని శ్రీ రాజమల్లు చెప్పారు.

స్థానికసంస్థలు సరిగా అమలు చేయలేక పోవడంవల్ల శాశ్వత నిబ్బందిని ఏర్పరచి తమంతట తాచే అహరక శ్రీ నిరోధక చట్టాన్ని అమలుచేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

కనీస అవసరాల కార్యక్రమం క్రింద బడ్జెట్ ప్రణాళికలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 81 పెద్దగుణ అస్పత్రులుగా అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించడమైంది. దీనికిందట 1974-75 సంవత్సరానికి ఒక కోటి రూపాయలు కేటాయించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ వైద్య సదుపాయాలు కల్పించే నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి మాత్రం ఈ మొత్తాన్ని ఖర్చు చేస్తారు.

కల్తీ పాలు అమ్మిన వ్యక్తికి జైలు శిక్ష

విజయనగరం, జులై 17

విజయనగరంలో యాదల పైడి అప్పారావు కల్తీ పాలు అమ్మినందుకు వారం రోజులు జైలుశిక్ష, రూ. 500/-లు జరిమానా విధిస్తూ ఎడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు.

జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు జైలు శిక్ష విధించారు. (పి. పి.)

వ్యాపారచన పోటీలు

ఇస్కస్ జాతీయ సమితిచే

గుంటూరు, జులై 17

భారత-సోవియట్ ఒప్పందం 25 వ వార్షికోత్సవ సందర్భంగా ఇస్కస్ జాతీయ సమితి జాతీయ స్వావలంబన, అభివృద్ధిలో భారత-సోవియట్ సహకారం యొక్క ప్రాధాన్యత అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నది.

మొదటి విజేత పై స్థానంలో నెలలో సోవియట్ యూనియన్‌కు దర్శనార్థం వెళతాడు.

ఈ వ్యాసరచన పోటీ ఈ నెల 28 న ఉదయం 9 గంటలకు గుంటూరులోని ఇస్కస్ ఆఫీసులో (శ్రీనివాసా థియేటర్స్ మూడవ లైన్; అండర్ పాస్ సమీపంలో) జరుగుతుందని గుంటూరు ఇస్కస్ ప్రచార కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు పత్రికనిస్తున్నారు.

గ్రామీణ ధనికులనుండి అదనపు వసూలు

న్యాయిల్లీ సదస్సు డిమాండ్

న్యూఢిల్లీ, జులై 18

గ్రామీణ ధనికవర్గాలనుండి అదనపు వసూలు సమీకరించాలని, పట్టణభూముల సామాజికీకరణ జరపాలని దేశంలోని ప్రముఖ పండితులు, రాజకీయ కార్యకర్తల సదస్సు డిమాండ్ చేసింది.

రెండు రోజులపాటు జరిగి బారీపూరం ముగిసిన ఈ సదస్సును పోషకిస్టు విద్యాసంస్థ నిర్వహించింది. నేరనాడు, దీని తెండట్ ప్రభుత్వం యిటీవల జారీచేసిన రెండు ఆర్డినెన్సులు "లాలపు" అని, గుప్త ధనం ప్రత్యేక్షణాన్ని ఎదుర్కొనేందుకు "సరిగత కలిపమైన చర్యలు" తీసుకోవాలని అన్నాడు.

ఈ విధంగా రెండు రాష్ట్రాల్లో జరిగిందని అ రాష్ట్రాల చట్టాలను పరిశీలించడం జరుగుతుందని పోలు ఇచ్చాడు.

సందర్భంగా ఆర్థికలక్ష్యం చేరుకోవాలంటే ఈ రెండు ఆర్డినెన్సులేకాక, పన్నుల ఎగవేతదార్లు, బ్లాక్ మార్కెటీర్లు, దొంగరవాణాదార్ల పై తీవ్రచర్యలుతీసుకోవాలని గ్రామీణ ధనికుల నుండి అదనపు వసూలు సమీకరణ, పట్టణ భూముల సామాజికీకరణ జరగాలని తెలిపింది.

దేశంలో సంపదలు, ఆదాయాలు, దక్కలపై నిఘా ఉంచేందుకు ఒక స్వతంత్ర కమిషన్ ఏర్పరచాలని సూచించాడు.

దాదాపు అన్ని రాష్ట్రాలలోని విద్యాసంస్థలు, యూనివర్సిటీలు. పోషకిస్టు అర్థిక పోరాటం, రాజకీయ సంస్థలనుండి 500 మందికిపైగా ఆ సదస్సులో పాల్గొన్నారు.

తర్వాత సంవత్సరంగా ప్రణాళికా సంఘమాజీ సభ్యుడు ప్రసంగించాడు. ప్రత్యేక్షణ వ్యతిరేక చర్యలను ప్రభుత్వం తీసుకోవాలన్నాడు.

శ్రీ వరదరాజపుత్రు అర్థిక సంక్షోభంలో తీసుకున్న చర్యల్లో ప్రజల పాత్ర ఉండాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎల్. కె. మిశ్రా అన్నాడు.

కేరళలో పాకగా గృహాల నిర్మాణం, ప్రభుత్వ పంపిణీ అనుభవాలను శ్రీ పిలవిజ్ వివరించాడు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ అనుసరణం పాటించాలన్నాడు.

రైల్వే కార్మికులు, సర్వలైజుపై తీసుకున్న తీవ్ర చర్యలని డాక్టర్ మార్కెటీర్లపై తీసుకోవాలని డాక్టర్ ఎం.ఎస్.పి. నాయర్ అన్నాడు.

జయప్రకాశ్ పై యాదవ్ విమర్శ

న్యూఢిల్లీ, జులై 17

